# ఫలములు ఫలించని దేశమును మారుమనస్సు నొందుమని యోహాను పిలచుట

## John Calls a Fruitless Nation to Repentance

**పాఠముఉద్దేశము** : యోహాను సువార్త ప్రకటించుటలోని ఉద్దేశమును మరియు రాజ్య సువార్తకు ప్రతిస్పందించిన ఇశ్రాయేలునందలి విభిన్న గుంపుల యొక్క పరిస్థితిని చూపించుట.

**లేఖనభాగము** : మత్తయి 3:1-9; లూకా 1:13-17; మత్తయి 11:1-19; లూకా 7:16-35; మత్తయి 21:28-32.

## ఈ క్రింది చాటు పద్యం చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

మత్తయి 11:16-19; లూకా 7:31-35.

**ప్రదేశము** : గలిలయ పట్టణములు, మత్తయి 11:1.

**సందర్భము** : బాప్తిస్మమిచ్చు యోహాను తన చెరసాల నుండి యేసును "రాబోవు వాడవు నీవేనా?" అని అడుగుటకు తన శిష్యులను పంపిన సందర్భము. (మత్తయి 11:3).

**సమయము** : యేసు పండ్రెండుమందిని ఎంపికచేసుకొని, వారికి ఆజ్ఞయిచ్చిన సమయము, మత్తయి 11:1.

**శ్రోతలు** : గలిలయనందలి జనసమూహములు, మత్తయి11:7, లూకా 7:24.

**లక్ష్యము** : ఇశ్రాయేలునందు దేవుడు యేసుద్వారా మరియు బాప్తిస్మమిచ్చు యోహాను ద్వారా చేయుచున్న వాటిని బట్టి తమ ఆనందమును గూర్చి జనసమూహములు ఆలోచించునట్లు చేయుట.

**ఆలోచన** : "అయినను జ్ఞానము జ్ఞానమని దాని క్రియలనుబట్టి (దాని పిల్లలను బట్టి) తీర్పు పొందుననెను." మత్తయి 11:19; లూకా 7:35.

## ఈ క్రింది ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

మత్తయి 21:28-32

**ప్రదేశము** : యెరూషలేమునందలి దేవాలయము, మత్తయి 21:23

**సందర్భము** : యూదుల పస్కాపండుగ, మత్తయి 26:17

**సమయము** : యేసు సిలువవేయబడుటకు ముందటి వారమునందు, మత్తయి 20:17-19.

**శ్రోతలు** : ప్రధానయాజకులు మరియు పెద్దలు ప్రత్యేకించి శ్రోతలైయున్నారు మత్తయి 21:23

**లక్ష్యము** : దేవునికి విధేయత చూపుట అనగా చెప్పుట మాత్రమే కాదని క్రియ చేయుటని చూపించుట.

**యేసు వేసిన బంధము** : యూదా నాయకులు సరిగానే మొదటి కుమారుని ఎంపిక చేసుకొనిరి, కాని రెండవ కుమారుని యొక్క ప్రవర్తన వారి అనైతికతకు శ్రేష్ఠమైన మాదిరియైయున్నది, మత్తయి 21:31,32.

## ఉపోద్ఘాతము

పాత నిబంధన గ్రంథము యొక్క ముగింపు కాలము సమీపించినప్పుడు ఇశ్రా యేలీయులు ఎజ్రా, నెహెమ్యా మరియు జెరుబ్బాబెలు నాయకత్వము క్రింద తిరిగి యెరూషలేమునకు వచ్చుచుండిరని మనము కనుగొందుము. పట్టణము చుట్టు గోడ నిర్మించుటకు మరియు ఆరాధనను పునరుద్ధరించుటకు ఒక ప్రయత్నము జరిగెను. భౌతిక ఇశ్రాయేలునకు ఎన్నడు పనులు సక్రమముగా జరుగలేదు, ఎందుచేతననగా స్తెఫను చెప్పినట్లుగా, వారు వంచని మెడ గలవారు, హృదయమందు సున్నతి పొందని వారు మరియు పరిశుద్ధాత్మను ఎదిరించిన వారైయున్నారు (అపొ. కార్య. 7:51 ఫుట్‌నోట్ కూడా చదువుము). పాతనిబంధన చివరి ప్రవక్తయైన మలాకీ వ్రాసిన దగ్గర నుండి రాబోవు బోధకుడు, బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చు వరకు సుమారు 450 సంవత్స రములు గతించినవి. ఈ పాఠమునందు మనము బాప్తిస్మమిచ్చు యోహాను సందేశము యొక్క ఉద్దేశమును మరియు ఆయన వర్తమానము ఆలకించు ప్రజలయొక్క హృదయములు మరియు మనస్సుల యొక్క స్థితిని గూర్చి మనము చదువుదుము.

## పాఠము

మలాకీ ఈలాగు చెప్పినప్పుడు బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క రాకను గూర్చి ఆయన ప్రవచించెను.

> *"యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహాదినము రాకమునుపు నేను ప్రవక్తయగు ఏలీయాను మీయొద్దకు పంపుదును."* *మలాకీ 4:5.*

బాప్తిస్మమిచ్చు యోహాను తండ్రియైన జెకర్యాకు ప్రత్యక్షమైన దూత, మలాకీ చెప్పిన ప్రవచనము త్వరలో యోహానుచే నెరవేరబోవుచున్నదని చెప్పెను.

> *మరియు అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును, అవిధేయులను నీతిమంతుల జ్ఞానమునకనుసరించుటకును త్రిప్పి, ప్రభువు కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై*

*ఏలియా యొక్క ఆత్మయు, శక్తియు గలవాడై ఆయనకు ముందుగా వెళ్లును గనుక నీకు సంతోషమును మహా ఆనందమును కలుగును, అతడు పుట్టినందున అనేకులు సంతోషింతురనెను. లూకా 1:17.*

బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి యేసు మాట్లాడుచు ఈలాగు చెప్పెను, "ఈ సంగతి నంగీకరించుటకు మీకు మనస్సుంటే రాబోవు ఏలియా యితడే" మత్తయి 11:14. మార్కు తన సువార్త యొక్క ప్రారంభమునందు యెషయా బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి చెప్పిన సంగతిని రచించెను.

*"ఇదిగో నా దూతను నీకు ముందుగా పంపుచున్నాను, అతడు నీ మార్గము సిద్ధపర చును. ప్రభువు మార్గము సిద్ధపరచుడి, ఆయన త్రోవలు సరాళము చేయుడని అరణ్య ములో కేకవేయుచున్న ఒకని శబ్దము" అని ప్రవక్తయైన యెషయాచేత వ్రాయబడెను. మార్కు 1:2,3.*

దేవుని రాజ్యము సమీపముగానున్నదని మరియు యేసు పరిపాలనా సంస్కృతిలో భాగస్తులుగా తమ్మును తాము చేసుకొనుటకు ప్రజలు సిద్ధమగునట్లు యోహాను ప్రకటించెను. "మారుమనస్సునకు తగిన ఫలములు ఫలించుడి" అని ఆయన జనసమూ హమునకు చెప్పెను, (లూకా 3:8). తండ్రులు తమ కుటుంబములకు శిరస్సుగా తమ పాత్రను ప్రాముఖ్యమైనదిగా నెంచవలెనని ఆయన తండ్రులకు బోధించెను. యెహెజ్కేలు, దేవుని నిత్య రాజ్యము కొరకై దేవుని యొక్క బిడ్డలను తండ్రులు పెంచవలెనని చెప్పిన హెచ్చరికను గూర్చి ఆయన ఆలోచిస్తూ యుండివుండవచ్చును (యెహెజ్కేలు 16:20,21). మరొక సంగతి నీతికి సంబంధించిన అంశమైయున్నది. దేవుని రాజ్యమునందు నీతి మరియు జీవము ఒకదానితో ఒకటి జతకలసి పయ నించును, లూకా 1:17 మరియు గలతీ 3:21 చూడుము. ప్రజలు ఏ మార్గములోనయితే అవిధేయులుగా వున్నారో వారు మారుమనస్సు పొందవలెనని మరియు నీతి జరిగించ వలెనని యోహాను పిలుపునిచ్చెను. ఉదాహరణకు యోహాను ఈలాగు చెప్పెను,"రెండు అంగీలు గలవాడు ఏమియు లేనివానికియ్యవలెననియు, ఆహారము గలవాడునుఆలాగే చేయవలెననియు వారితో చెప్పెను" (లూకా 3:11). ఆయన సుంకరులకును మరియు సైనికులకును నీతిని పాటించవలెనని చెప్పెను (లూకా 3:12-14).

ప్రజలు దేవుని రాజ్యమునందలి జీవితమును గూర్చిన తన సువార్తకు సంబంధించి తమ జీవితములను బేరీజు వేసుకొనవలెనని మరియు తమ పాపములను ఒప్పుకొని నీటిలో బాప్తిస్మమునొందవలెనని యోహాను ప్రజలను హెచ్చరించెను. ఇది పాప క్షమాపణ నిమిత్తము మారుమనస్సు విషయమైన బాప్తిస్మమైయ్యుంది (మార్కు 1:5). ఇది సంపూర్ణ పాపక్షమాపణ నిచ్చునది కాదు, అయితే కేవలము యేసు రక్తము మాత్రమే దోషముల నుండి మనస్సాక్షిని శుద్ధి చేయును (హెబ్రీ. 9:14). వారు పరిశుద్ధాత్మను పొందలేదు లేదా క్రీస్తు శరీరమునందు సభ్యులు కాలేదు (యోహాను 7:39; అపొ. కార్య. 2:47; కొలొస్స. 1:18). అది మెస్సీయగా క్రీస్తును అంగీకరించిన దానిని మరియు పాపము నుండి తిరుగుటకు తమ యొక్క ఇష్టతను తెలియజేయుటైయున్నది. అది ప్రజలు తమ జీవితములలో విలువైన మార్పును చేసుకొనుటకు గొప్ప అవకాశమైయున్నది.

యోహాను సమాజములో వుండి బోధించు రకమైన సువార్తికుడు కాదు (Socializing type of Preacher). అతడు దేశములో సువార్త పనినిచేసి, జనావాసములకు దూరముగా నివశించెను. ముందున్న పాఠములలో ఈయన యజమానుని కొరకు పంట ఫలములలో భాగము తీసుకొని వచ్చుటకు ముందు పంపబడిన దాసులలో ఒకడైయుండవచ్చును. ఈయన ఇశ్రాయేలు నాయకులచే చంపబడెను. చతుర్థాధి పతియైన హేరోదు ఆయన తలను గొట్టించెను (మత్తయి 14:1-12). యోహాను ఒక గొప్ప వ్యక్తి, కాని నేడు క్రైస్తవులుగా భూమిపై దేవుని కుమారులు అనుభవించుచున్న పూర్తి హక్కులను ఈయన ఎన్నడు అనుభవించలేదు (మత్తయి 11:11; గలతీ. 4:5).

యోహాను బోధించు కాలమునందు, ఇశ్రాయేలు ప్రజలు నాలుగు తరగతులుగా వర్గీకరించబడిరి. మొదటిది, రాజ్య సువార్త ప్రకటించబడుటను వ్యతిరేకించువారు, పరిసయ్యులు మరియు శాస్త్రులకు చెందిన వారు. రెండవది, రాజ్యము కొరకు ఎదురు చూచుచున్న నీతిమంతులు మరియు యదార్థవంతులు. మూడవది, మారు మనస్సు నొందిన సుంకరులు, వ్యభిచారులు మరియు సంపూర్ణ తృప్తి కలిగిన మరొక గుంపువున్నది. ఈ ప్రజల యొక్క స్థితిని బాగుగా అర్థము చేసుకొనుటకు పాఠ్యాంశమును దయచేసి చదువుము.

రాజ్యమును గూర్చిన యోహాను మరియు యేసు యొక్క బోధకు ప్రజల యొక్క స్పందనపై యేసు సంత వీధులలో పిల్లకాయలను గూర్చిన చాటు కథను చెప్పెను. (చాటు కథ) క్లుప్తముగా నున్న ఒక పద్యము, ముఖ్యముగా మరియు తరచుగా ఒక ఆలోచనతో లేదా సంఘటనతో కూడిన చలోక్తిగా నుండును మరియు తరచుగా చతురతతో ఒక్కసారిగా త్రిప్పబడిన ముగింపు నుండును). సంత వీధిలో పిల్లలు ఒక గుంపుగా యేర్పడిరి. అయితే అది, పిల్లల యొక్క తల్లిదండ్రులు తమ యొక్క అమ్మకము, కొనుగోళ్లు చేయుచుండినప్పుడు కావచ్చును. పిల్లలు సర్వసాధారణముగా ఆటలు ఆడుదురు, కాని ఈ యొక్క ప్రత్యేకమైన సందర్భములో ఒక పిల్లల గుంపు మరొక పిల్లల గుంపును ఆటలాడుటకు ప్రభావితము చేయుచున్నది. వారు స్పందించుట లేదు. "మీకు పిల్లన గ్రోవి ఊదితిమి గాని మీరు నాట్యమాడ రైతిరి." అందుచేత తమలో తాము వారు సంతోషకరమైన ఆటను ఆడుటకు మనస్సు లేకపోయెనని తలంచిరి, అందుచేత మనము ఎంతో జాగ్రత్తగా నుండవలెను. "ప్రలాపించితిమి గాని మీరు రొమ్ముకొట్టు కొనరైతిరి" (మత్తయి 11:17). మరల స్పందించలేదు. వారు ఎటువంటి పద్ధతిని వినియోగించితిరో అనవసరము, కాని వారు స్పందించ లేదు. వారు సంతృప్తిని అనుభవించుచున్న గుంపైయున్నారు.

అట్టివిధముగా నుండుట ఆ తరములో ఒక భాగమని యేసు చెప్పెను. యోహాను ఒక పద్ధతిని, యేసు మరొక పద్ధతిని వినియోగించెను. రెండు సందర్భములలోను ప్రజలు బోధకుని విశ్లేషించిరి, అతని బోధనుకాదు. వారు తమ యొక్క దినములలోని జరుగుచున్న దేవుని యొక్క గొప్ప శక్తిని గూర్చిన సంగతులను గూర్చి సంతృప్తిగా నుండిరి. యోహాను యొక్క ఏకాంత జీవిత విధానమును బట్టి యోహాను దయ్యము పట్టినవాడనిరి. యేసు బోధించుచు, సమాజమునందున్న ప్రజలతో కలసివున్నప్పటికి, ఆయనను తిండి బోతని, త్రాగుబోతని మరియు పాపుల స్నేహితుడని వారు తీర్మానించిరి.

మరొక సారి, యేసు అప్పటి ప్రజల యొక్క లక్షణములను ఇద్దరు కుమారుల యొక్క ఉపమానమునందు బయల్పరచెను (మత్తయి 21:28-32). రెండవ కుమారుడు తన తండ్రి యొక్క ద్రాక్షాతోటలో పనికి వెళ్ళుదునని చెప్పెను, కాని అతడు వెళ్ళలేదు. యేసు ఎటువంటి ప్రజలతో మాట్లాడుచున్నాడో వారికి అతడు గురుతుగా(సాదృశ్యముగా) నున్నాడు. మొదటి కుమారుడు ద్రాక్షాతోటలో పనిచెయ్యనని చెప్పెను, కాని తరువాత, అతడు మనస్సు మార్చుకొని వెళ్ళెను. ఈ కుమారుడు సుంకరులకు, వ్యభిచారులకు మరియు ఇతరులందరికి అనగా దేవుని పిలుపును తిరస్కరించి, "మనస్సు మార్చుకొని వెళ్లి"న వారందరికి గురుతుగా (సాదృశ్యము)నున్నాడు. ప్రధాన యాజకుని మరియు పెద్దలను "ఈ యిద్దరిలో ఎవడు తండ్రి యిష్ట ప్రకారము చేసినవాడని" యేసు ప్రశ్నించెను? వారు తన తండ్రిని సంతోషపెట్టిన మొదటి కుమారుడేయని చెప్పిరి. "తండ్రి ఇష్టప్రకారము చేసిన" ప్రజలుగా తమ్మునుతాము కనుపరచుకొనుటకు ఆశించి నప్పటికిని, వారు రెండవ కుమారుని పోలియున్నారు. ఫలితముగా, వారు తమ్మును తామే దోషులని తీర్పు తీర్చుకొనిరి. ప్రభువును సేవించుటకు తమ్మును అనుమతించు పదవులలో ప్రధాన యాజకులు మరియు పెద్దలు వుండిరి. అయితే, వారికి ఇతర లక్ష్యములు కలవు. సుంకరులు మరియు వేశ్యలు తమ పాపములు ఒప్పుకొనుచు, బాప్తిస్మము పొందుచుండుటను వారు చూచినప్పుడు "పశ్చాత్తాపపడక పోతిరి" అని యేసు చెప్పెను.

యేసు చెప్పిన అసలైన ఉపమానముల యందువున్న గొప్ప శక్తినొకదానిని ఇది వివరించు చున్నది. అది ఉపమానమునందలి ఒక సందేశము మాత్రమేకాదు, గాని అది యేసు వాటిని ఉపయోగించిన పద్ధతైయున్నది. ఉపమానములో వారు తాము "చెడ్డవారమై"యున్నామని గ్రహించుటకు ముందే, తమను తాము దోషులమని అందరి యెదుట ఒప్పుకొనునట్లు "తప్పుచేయువారిని" యేసు బంధించును (hook). అదే సమయములో, ఆయన ఉపమానములు ఎవ్వరును అర్థము చేసుకోలేనంత కష్టమైనవి కావు, కాని అవి ఎంతో సులువైనవైయున్నవి. అసలైన ఉపమానములు ఇప్పటికి శక్తివంతమై యున్నప్పటికి, నేడు వాటిని మనము చదువునప్పుడు అవి కొద్దిగా హాస్యముగా వుండుట మనము చూతుము. అది దైవభక్తి లేని శ్రోతలను "బంధించు" (hook) సామర్థ్యమును వాటికి కలుగజేసిన వాటి యొక్క చారిత్రక యేర్పాటైయున్నది. వారు ఆయన యొక్క చరిత్రలో పాత్రదారులు. యేసు తన ఉపమానములన్నింటిని కథా రూపముగా కూర్చియుండలేదు. కథాంశములేని ఉపమానములు అదే రీతిగా చదు వరులను "బంధించ"వలెనని ఉద్దేశించబడలేదు. ఇప్పటికి, అవి మనలను ఆలోచింప జేయును, మనము ముందు పాఠములలో వాటిని పఠింతుము.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. దేవుని యొక్క చిత్తమునకు సంబంధించి చరిత్ర అంతటియందు ఏది ఇశ్రాయేలీయులకు సమస్యను కలిగించినట్లుగా కనిపించును?
2. పాత నిబంధన చివరి ప్రవక్తకు మరియు బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చుటకు మధ్య ఎంతకాలము నిడివివున్నది?
3. పాత నిబంధన గ్రంథమునందలి ఏ గొప్ప ప్రవక్త బాప్తిస్మమిచ్చు యోహానుకు గురుతుగా నున్నాడు?
4. మన పాఠమునందలి లేఖనములచే వెల్లడిచేయబడినట్టుగా, బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి ఈ క్రింది వ్యక్తులు యేమి చెప్పిరి?

   (అ) యేసు (ఆ) మలాకీ
5. దేవుడు మానవాళి కొరకైన తన యొక్క మొత్తము సంకల్పమునకు సంబంధించి ఈ లోకములోనికి యోహానును, యేసును పంపినప్పుడు దేవుడు దేనినిచేయుటకు సిద్ధము చేయుచున్నాడు ?
6. నేడు మనము ఆస్వాదించుచున్న బాప్తిస్మమునకు మరియు యోహాను బాప్తిస్మమునకు వ్యత్యాసమేమైయున్నది?
7. రాజ్య సువార్తను ప్రకటించు పనిలో యోహాను మరియు యేసు యొక్క పద్ధతులకు వ్యత్యాసమేమైయున్నది?
8. రాజ్య సువార్త ప్రకటనకు ప్రజలయొక్క స్పందనను బట్టి ఇశ్రాయేలీయులను వర్గీకరించదగు నాలుగు గుంపులను పేర్కొనుము?
9. సంత వీధిలోని పిల్లలను గూర్చిన చాటు కథచే ఎటువంటి వైఖరులు వెల్లడి చేయబడెను?
10. ఇద్దరు కుమారుల ఉపమానమునకు స్పందించుటలో ఎట్లు యూదా నాయ కత్వము తమ్మును తాము దోషులుగా ఖండించుకొనిరి?